01ATP21F_01ATP21F.qxd 21-11-2023 PM 11:16 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 22 నవంబర్ 2023 పేజీలు : 04

# నేడు సత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవం



- ముఖ్యఅతిథులుగా హాజరుకానున్న రాష్ట్రపతి,గవర్నర్‌లు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:**
భగవాన్ సత్యసాయి బాబా స్థాపించిన డీమ్డ్ యూనివర్శిటీ 42వ స్నాత కోత్సవ వేడుకలను నేడు ప్రశాంతి నిలయంలో ఘనంగా జరగనున్నాయి. వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన శ్రీసత్యసాయి బాబా విద్యాసంస్థల విద్యార్థులకు పట్టాలతో పాటు బంగారు పతకాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ల చేతుల మీదుగా విద్యార్థులకు అందించనున్నారు. ప్రతి యేటా ఆనవాయితీగా ఈ స్నాతకోత్సవ వేడుకలలో ప్రముఖులు పాల్గొనడం జరుగుతోంది. అందులో భాగంగా ఈ వేడుకల యందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా పాల్గొననున్నారు. రాష్ట్రపతి, గవర్నర్ల పర్యటనను పురస్కరించుకొని ఇప్పటికే 2000 మంది పోలీసులతో పోలీస్ శాఖ భారీ బందో బస్తు ఏర్పాటు చేసింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రశాంతి నిలయం చేరుకుంటున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

అదే విధంగా మధ్యాహ్నం 02:45 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయంచేరుకుంటారు. అక్కడ ఆమెకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ తరఫున మంత్రి ఉషశ్రీచరణ్ స్వాగతంపలకనున్నారు. అటుపిమ్మట రాష్ట్రపతి ప్రత్యేక కాన్వాయ్‌లో బయలుదేరి 02:50 గంటలకు సత్యసాయి ప్రశాంతి నిలయం చేరుకుంటున్నారు. 03:15 గంటలకు సాయికుల్వంత్ సభామందిరంలోని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధి ఆమె దర్శించుకొని సాయంత్రి 04:15 గంటలకు సాయిహీరా గ్లోబల్ సెంటర్‌లో జరిగే సత్యసాయి యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి, గవర్నర్‌లు పాల్గొంటారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సాయంత్రం 05:30 గంటలకు రాష్ట్రపతి శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకొని అక్కడి నుండి తిరుగు ప్రయాణం కానున్నారు. అలాగే గవర్నర్‌అబ్దుల్ నజీర్ దంపతులు సైతం రోడ్డు మార్గం గుండా చిలమత్తూరు మండలంలోని రక్ష అకాడమీకి చేరుకొని అటుపిమ్మట బెంగుళూరు బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

# అసమ్మతీయుల ప్రచారానికి అధిష్టానం బ్రేక్

- హిందూపురం ఎమ్మెల్యే టికెట్ దీపికకే - బస్సుయాత్రలో మరోసారి క్లారిటీ

**హిందూపురం, నవంబర్ 21 ప్రభాతవార్త**
వైసిపి ఇన్‌చార్జ్ దీపిక గ్రాఫ్ పడిపోయింది అంట..ఇన్‌చార్జ్‌ను కూడా మారుస్తారంట.. ఎమ్మెల్యే టికెట్ వేరే వాళ్లకి వస్తుంది..ఇలా కొన్ని రోజులుగా అసమ్మతీయులు వ్యూహాత్మకంగా చేస్తున్న దుష్ప్రచారానికి బస్సు యాత్ర ద్వారా పార్టీ అధిష్టానం చెక్ పెట్టింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం వైసిపి అభ్యర్థిగా కురుబ దీపిక పోటీ చేస్తున్నందున గెలిపించి అసెంబ్లీకి పంపాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోరినట్టు స్వయంగా డిప్యూటి సిఎం అంజాద్‌బాష, మంత్రులు ఉషాశ్రీచరణ్, గుమ్మనూరు జయరాం బహిరంగసభలో ప్రకటించడం ద్వారా మరోసారి అధినాయకత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ నెల 15న సామాజిక సాధికారత బస్సు యాత్ర రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో రెండవ దశ నిర్వహించగా రాయలసీమలోని హిందూపురంలో బస్సు యాత్ర చేపట్టారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా బస్సు యాత్ర నిర్వహించిన జనసమీకరణ చేసేందుకు పార్టీ ఇన్‌చార్జ్ దీపిక, ఆమె భర్త గుడ్డంపల్లి వేణురెడ్డి, ముఖ్యనేత చల్లాపల్లి బాబురెడ్డి, తదితరులు తీవ్రంగా కృషి చేశారు. పెద్దసంఖ్యలో జనసమీ



కరణ చేయాలని భావించినప్పటికి పార్టీలో కొందరు అసమ్మతి అంతర్గత చర్యల వల్ల ఆ లక్ష్యం పూర్తిగా నెరవేరలేదన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికి ఆశించిన మేరకు ప్రజలు తరలిరావడంతో నిర్వాహకుల్లో హర్షం వ్యక్తమైంది. బస్సు యాత్రకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేయగా సక్సెస్ కావడంతో అధిష్టానంలో కూడా సంతృప్తి వ్యక్తం తెలిసింది. కేవలం నాలుగు నెలల్లో ఎన్నికలు రానుండడంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు చేస్తున్న మేలును ప్రచారం చేయాలని, కావునా నాయకులు, కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే హిందూపురంలో కొందరు ఉద్దేశ్య పూర్వకంగానే బస్సు యాత్రకు దూరంగా వుండడం వైసిపి క్యాడర్‌లో తీవ్ర చర్చనీయాంశ మైంది. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదే శాలను వారు ఖాతరు చేయక పోవడంపై కార్య కర్తలు విమర్శలు చేస్తున్నారు. ఇదిలా వుండగా ముస్లిం సామాజిక వర్గానికి పెద్దపీట వేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకమైన హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్ పర్సన్ పదవిని ఆ పార్టీ నాయకులు ఆర్‌కె ఖలీల్ సతీమణి ఫిర్దోస్‌భానును పార్టీ నియమించింది. మరోవైపు పార్టీలో గ్రూపుల రహితంగా బలోపేతం చేసేందుకు పార్టీ ఇన్‌చార్జ్

మిగతా 3లో...

# అధికారం మీదే..

- దమ్ముధైర్యం ఉంటే కబ్జాలు నిరూపించండి
- 46 సార్లు చెప్పి ఉన్నా.. ఇంచుభూమి నిరూపించాలని సవాల్
- స్థానిక ప్రజాప్రతినిధి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది
- అభివృద్ధికి వ్యతిరేకం కాదు
- ప్రజలకు నష్టం కలిగిస్తేచూస్తూ ఊరుకోం - నిబద్ధతతో నిజాయితీగా మాట్లాడాలి
- వంద రోజులు ఉంది మిత్రమా.. అపద్దాలు మాట్లాడొద్దు - ఎమ్మెల్యే డా.పివిసిద్దార్డిపై కందికుంట ఫైర్



**కదిరి, నవంబర్ 21 ప్రభాతవార్త**
గత ఎన్నికల సందర్భంగా కబ్జాల పేరుమీద గ్లోబ్ ప్రచారం చేసి సక్సెస్ అయినారని మీరు అనుకుంటున్నారేమో సూటిగా ప్రశ్నిస్తున్నా నాలుగున్నర సంవత్సరంలో 46 సార్లుచెప్పి ఉన్నారు. అధికారం మీదే దమ్ము, ధైర్యం ఉంటే కబ్జాలు నిరూపించాలని, ఒక ఇంచు భూమి కబ్జా చేసి ఉన్నా నిరూపించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సవాల్ విసిరారు. మంగళవారం పట్టణంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేపదే కబ్జాల గురించి మాట్లాడే అధికార పార్టీ నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నా ప్రభుత్వం అధికారం మీదే.. నాలుగున్నర సంవత్సరంలో నిరూపించింది శూన్యమని, మరో నాలుగు నెలల సమయం ఉందని దమ్ము.. ధైర్యం ఉంటే నిరూపించాలని ఎమెల్యే డా.పివి.సిద్దారెడ్డికి సవాల్ విసిరారు. స్థానిక ప్రజా ప్రతినిధి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందన్నారు. ప్రజలకు బాధ్యతగా క్షమాపణ చెప్పాల్సిన ప్రజా ప్రతినిధి బాధ్యతా రహితంగా ఎదురు దాడే పరమావధిగా ప్రతిపక్షాలను మాట్లాడటం అనేది ఈ భావ దరిద్రానికి ప్రతీక అని తెలియజేస్తున్నాం. కబ్జాలపై దమ్ముధైర్యం ఉంటే సిట్ వెయ్యాలన్నారు. తాము అధికారం చేపట్టిన తర్వాత అపార్ట్‌మెంట్‌ల కోసం నిధుల దుర్వినియోగం చేసి రోడ్లు వేసుకున్నారో, ఎవరు ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టారో కౌన్సిలర్లు భూ కబ్జాలు, అధికార పార్టీ నాయకులు ఖాళీ స్థలం కనబడితే కబ్జాలకు పాల్పడుతున్నారని, వారందరిపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ చేయిస్తామన్నారు. మీకు దమ్ముంటే ఆ పని చేయాలని హితవు పలికారు. ఏ మాత్రం బాధ్యత ఉన్నా క్రిస్టియన్ ఆస్తులపై సిట్ వేయాలని, ఎవరు మోసాలకు పాల్పడ్డారో తెలుస్తుందన్నారు. భవిష్యత్తు అంధకారంగా కనపడుతోందని, అభద్రత భావంతో ప్రెస్ మీట్లు పెట్టి ఇష్టాను సారంగా మాట్లాడటం తగదని ఎమ్మెల్యేకు హితవు పలికారు. కోనేరు అభివృద్ధి పేరుతో రెండు కోట్లు కొట్టేసి మరో మూడు కోట్లకు టెండర్ వేశారన్నారు. నిధులను పక్కదారి పట్టించడం ద్వారా, అవినీతి చేయడం ద్వారా చర్చలోకి వస్తోందని అది ప్రజలు గమనిస్తున్నారన్నారు. శ్రీమద్‌ఖాద్రి

మిగతా 3లో...

# రాష్ట్రపతి,గవర్నర్ల పర్యటనకై పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- సమన్వయంతో పకడ్బందీగా విధులు నిర్వహించాలి - జిల్లా ఎస్.పి ఎస్.వి.మాధవ రెడ్డి





పోలీసు అధికారుల సమావేశంలో సూచనలు ఇస్తున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, బందోబస్తు నిమిత్తం హాజరైన పోలీసు అధికారులు, సిబ్బంది

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:**
శ్రీసత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ల పర్యటనల దృష్ట్యా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టబందోబస్తు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సెక్టర్ ఇంచార్జ్ అధికారులకు బ్రీఫింగ్ చేసి పలుసూచనలు సలహాలు అందించారు. రాష్ట్ర పతి బుధవారం ప్రత్యేక విమానంలో శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారని, అంతకంటే ముందే గవర్నర్ దంపతులు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ఉషశ్రీచరణ్‌లు స్వాగతం పలుకుతారన్నారు. వారి పర్యటనల నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రపతి విమానాశ్రయం నుండి రోడ్డు మార్గం గుండా ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభామందిరంకు చేరుకుంటారని, అందు కొరకు విమానాశ్రయం నుండి ప్రశాంతి నిలయం వరకు బారికెడ్లను ఏర్పాటు చేయడంతో పాటు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పి తెలియజేశారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా 5 మంది ఐపిఎస్ అధికారులు, 15 మంది అదనపు ఎస్పిలు, 40 మంది డిఎస్‌పిలు, 70 మంది సిఐలు, 170 మంది ఎస్‌ఐలతో పాటు గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ బలగాలు, నేషనల్ సెక్యూరిటీ, రాష్ట్రపతి భద్రతా సిబ్బందితో పోలీస్ బలగాలను ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా విమానాశ్రయం చుట్టూ పటిష్టభద్రత ఉండాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఇతర భద్రతా ఏర్పాట్లు గురించి ఎస్పి పలుసూచనలు చేశారు. కాన్వాయ్ మార్గంలో జాగ్రత్తలు పాటించాలని, పోలీసులు, స్పెషల్‌పార్టీ పోలీసులు, జాగిలాలు, బాంబ్‌స్క్వాడ్ బృందాలు, సెక్టర్ ఇంచార్జ్ అధికారులు, రూట్‌బందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రపతి, గవర్నర్‌లు తిరిగి వెళ్ళేవరకు పోలీసు అధికారులకు కేటాయించిన పాయింట్లలో పూర్తిగా బాధ్యతలు తీసుకోవాలని, ఆదేశించారు. రాష్ట్రపతి కాన్వాయ్ రిహార్సల్స్‌ను విమానాశ్రయం నుండి సాయికుల్వంత్ సభామందిరం, సాయిహీరా కన్వెన్షన్ హాలు వరకు డిఐజి రవిప్రకాష్, ఎస్పిలు ఎస్.వి.మాధవ రెడ్డి, అన్బుజరాజన్, సిద్ధార్థకౌశల్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ఎస్పిలతో పాటు అదనపు ఎస్పిలు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు, కానిస్టేబుళ్ళు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుభాష అమలును పటిష్టంగా చేయాలి

- ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తెలుగు భాషాభివృద్ధి ప్రాదికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు
- తెలుగు భాషాభివృద్ధికి కృషి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



పి.విజయబాబును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 21 ప్రభాతవార్త
తెలుగుభాష అమలును పటిష్టంగా చేయాలని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాదికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం అధికారభాష తెలుగు అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పి.విజయబాబు మాట్లాడుతూ పరిపాలన వ్యవహారాల్లో తెలుగుభాష ఉపయోగించేందుకు ప్రత్యేక జిఒలు తీసుకరావడం జరిగిందన్నారు. ప్రభుత్వ జిఒ ప్రకారం ఆయా శాఖల అధికారుల ఉత్తర, ప్రత్యుత్తరాలు, వ్యవహారాలన్నీ తెలుగులోనే వుండేలా చూడాలన్నారు. భావితరాలకు ఇంగ్లీష్ భాష అవరసమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారని, తెలుగు రాష్ట్రం ఉన్నంత వరకు తెలుగు భాషను అమలు చేయాలన్నారు. మౌళిక భాషకు, రాతకు అనుసంధానం వుండాలన్నారు. కోర్టుల్లో తీర్పులు అన్ని తెలుగులోనే వచ్చేలా కృషి చేస్తామని, ఇందుకోసం

మిగతా 3లో...

# మత్స్యకారులను అన్నివిధాల ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

-ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తి, నవంబర్ 21, ప్రభాతవార్త**
మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాయని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు.మగళవారం ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని కలెక్టరేట్‌నలో వీడియో కాన్ఫరెన్స్ మాలు నందు ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రహణారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా పలువురు మత్స్యకారుల సంఘాల ప్రతినిధులు, మత్స్యకార లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమం కోసం అందిస్తున్న పథకాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఎంపికై 16 మంది మత్స్యకారులకు కలెక్టర్ చేతుల మీదుగా ద్విచక్రవాహనాలనుపంపిణీ చేశారు. ముఖ్యంగా మత్స అన్ని విధాల ఆదుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, జిల్లాలో వివిధ ప్రాంతాలలో 35 ఫిష్‌ఆంధ్ర చేపల అమ్మకం కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఇందులో సబ్సిడీ రూపంలో 11.53 లక్షల మత్స్యకారులకు లబ్ధి చేకూరిందన్నారు. అలాగే చేపపల్లిల పంపిణీ క్రింద పేరూరు, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా గతంలో 7.63 లక్షల చేపలను పంపిణీ చేయడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరంలో ఈ ప్రక్రియ కొనసాగిస్తున్నామన్నారు. 2023-24లో అర్హులైన మత్స కారులు 200 మందికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన క్రింద



మత్స్యకారులకు ద్విచక్రవాహనాల మెగా కీని అందిస్తున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

లబ్ధిచేకూరిందన్నారు. పెనుకొండలోని అమ్మవారిపల్లి వద్ద కియా పరిశ్రమకు దగ్గరగా 40శాతం సబ్సిడీతో ఫిష్‌డైలీ రెస్టారెంట్ ప్రారంభిచామని, జిల్లాలో 47 మత్స్యకార సహకార సొసైటీల అభివృద్ధికోసం ప్రభుత్వపరంగా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే వైఎస్‌ఆర్ పెన్షన్ క్రింద 50 నుండి 60 సంవత్సరాలు కలిగిన వారికి రూ.2,750ల చొప్పున పింఛన్‌ను జిల్లా వ్యాప్తంగా 469 మందికి అందిస్తున్నామని, ఇప్పుడు అర్హులైన 16 మందికి ఐస్‌బాక్సులు కలిగిన ద్విచక్రవాహాలను 40శాతం సబ్సిడీతో రూ.30 వేల రూపాయలు లబ్ధి చేకూరుస్తూ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మత స్యసహకార శాఖ అధికారులు జ్యోతి, శంకరయ్య, బాబయ్య, భార్గవి, రామాంజినేయులు, హెబ్సిబా తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు రావాలంటే చంద్రబాబు రావాల్సిందే

- ప్రజలందరికి న్యాయం చేసేలా టిడిపి,జనసేన ప్రణాళికతో ఉన్నారు - టిడిపి,జనసేన ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యం
- మీ భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారెంటీగా ఉంటారు: మాజీ మంత్రి పరిటాల సునీత.
- పాములరాయిలో బాబు షూరిటీ,భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రారంభం



టిడిపి మినీ మానిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,నవంబర్21ప్రభాతవార్త:**
వైఎస్సార్సిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర మొత్తం అస్తవ్యస్తంగా మారిన ఏపికి మంచి రోజు రావాలంటే నారా చంద్రబాబునాయుడు మళ్లీ సిఎం కావాల్సిందేనాని మాజీ మంత్రి పరిటాల సునీత తెలిపారు.మంగళవారం అనంత రూరల్ మండలం పాపంపేటలో బాబు షూరిటీ,భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాని మాజీ మంత్రి పరిటాల సునీత నిర్వహించి అదే విధంగా స్థానిక,మండల నాయకులతో కలసి అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రస్తుతం ఏం పథకాలు వస్తున్నాయి,ఎంత లబ్ది జరుగుతోందన్న వివరాలను ఆరా తీశారు. టిడిపి జనసేన సంయుక్తంగా ఇస్తున్న హామీలనీ ఖచ్చితంగా నెరవేరుస్తామని టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే పథకాలు,వాటీ వలన కలిగే లబ్దిని ప్రజలకు వివరించారు.జగన్ ప్రభుత్వం ఎక్కడ చూసినా పథకాల్లో కోతలు పెడుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటి పరిస్థితి ఉండదన్నారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టో ద్వారా ఆరు అద్భుతమైన పథకాలను దృష్టిలో ఉంచుకుని టిడిపి జనసేన పార్టీలు ప్రణాళిక చేశారని ఇది కచ్చితంగా ప్రజల జీవితాల్లో మార్పు తెస్తుందన్నారు.చంద్రబాబు ఏదైనా ఒక పథకం చెప్పారంటే కచ్చితంగా అన్నీ ఆలోచించే ప్రకటీస్తారన్నారు.ప్రతి కుటుంబానికి న్యాయం చేసే విధంగా పథకాలు ఉంటాయన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక సంపాదన తప్ప మరోదాని మీద ధ్యాస లేదన్నారు.వారికి ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా వారికి కనిపించడంలేదన్నారు.ఇలాంటి ప్రభుత్వానికి మరోసారి ఓటు వేయబోమని ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులు, యాదవ సాధికార సమితి రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షులు బిల్లా నాగరాజు, మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పాములరాయి రఘు,మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్,మాజీ మాజీ మండల కన్వీనర్లు జయకృష్ణా,లక్ష్మినారాయణ,రాచానపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దెల మంజూనాథ్,కురుకుంట నారాయణస్వామి, కక్కలపల్లి మాజీ ఎంపిటిసి నారాయణస్వామి, అలీఫిరా, అధిక సంఖ్యలో టిడిపి,జనసేన నాయకులు,కార్యకర్తలు,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం సాయి గానామృతం

**పుట్టపర్తిరూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త**
భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి ఉత్సవాలలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు శివశ్రేయాస్కంద ప్రసాద్ సోమవారం సాయంత్రం భక్తులను అలరింపజేసింది. గంటపాటు సాయికుల్వంత్ సభామందిరం నందు సాయిభక్తిగీతాలతో మార్మోగింది. శివశ్రేయాస్కంద ఆలపించిన భక్తిగీతాలలో "పాండురంగ విట్టల గోవిందా..." అనే గీతం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆమెను ట్రస్ట్ వర్గాలు ప్రత్యేకంగా అభినందించాయి.



సంగీత గాన కచేరి నిర్వహిస్తున్న దృశ్యం



శివశ్రేస్కందకు బాబాచిత్రపటం అందిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు టీచర్లు ఒక రోల్ మోడల్‌గా ఉండాలి

## ఆరు రోజుల శిక్షణ ముగింపులో కేజీబీవీల సెక్రెటరీ డి.మదుసూధన్‌రావు


మాట్లాడుతున్న సెక్రెటరీ డి.మదుసూధర్‌రావు


సర్టిఫికెట్లను అందజేస్తున్న సెక్రెటరీ, డీఈవో, ఏపీసీ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

కేజీబీవీలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం టీచర్లు బాగా కష్టప డాలని కేజీబీవీల సెక్రెటరీ డి.మదుసూధర్‌రావు పేర్కొన్నారు. నగర శివారు వడియంపేటలోని వైవి శివారెడ్డి కళాశాలలో కేజీబీవీ నూతన ఉద్యో గుల ఆరు రోజుల పరిచయ శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి కేజీబీవీల సెక్రెటరీ డి.మదుసూధన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ...కేజీబీవీలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం ప్రతి టీచర్ రోల్ మోడల్‌గా ఉండాలన్నారు. టీచర్లు నిత్యం మంచి ఆలో చనలతో మెలగాలన్నారు. టీచర్లు చేసే ప్రతి పనిని విద్యా ర్థులు గమని స్తుంటారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. టీచర్లు బాగా చదువు చెబితేనే విద్యార్థులు భవిష్యత్తులో కూడా మిమ్మల్ని గుర్తుపె ట్టుకుం టార న్నారు. ఈ ఆరు రోజుల శిక్షణలో విద్యతో పాటు అన్ని అంశా లపై బాగా శిక్షణ ఇచ్చార న్నారు. త్వరలో జరిగే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ ఎస్‌వో, సిఆర్‌టిలు, పిజిటిలను విజయవాడకు పిలిపించి సన్మా నం చేస్తామన్నారు. ఈ శిక్షణలో భోజనంతో పాటు అన్ని వసతులు బాగా ఏర్పాటు చేశారని జిసిడివోను అభినందించారు. డీఈ వో వి.నాగరాజు, సమగ్రశిక్ష ఏపీసీ జె.వరప్రసాద్‌రావు మాట్లా డుతూ...ఈ ఆరు రోజుల శిక్షణ తో విద్యా ర్థులకు మంచి విద్యను అందిస్తారని ఆశిస్తు న్నామ న్నారు. ఆ తర్వాత శిక్షణ పొంది పలువురు ఉద్యోగులు మాట్లా డు తూ...ఈ శిక్షణలో అన్ని వస తులు చాలా బాగా ఉన్నాయని, ఈ శిక్షణను తాము సద్వినియోగం చేసుకొని తమ కేజీబీవీల్లో ని విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. అనంతరం ఆరు రోజుల శిక్షణలో మంచి పని తీరు కనబరిచిన టీచర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. అంతకముందు సెక్రెట రికి డీఈవో, ఏపీసీ, జీసీడీవోలు పుష్పగుచ్ఛంలు అంద జేసి స్వాగతం పలికారు. ఆఖరిలో భోజన నిర్వాహకులు సెక్రెటరి, డీఈవో, ఏపీసీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో మహేశ్వరి, ఏఎంవో చంద్రశే ఖర్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్టోరియల్స్ మాధవరెడ్డి, చంద్రమో హన్‌రెడ్డి, గోపాల్, గోవిందురెడ్డి, పెద్దవడగూరు ఎంఈవో-2 గురుప్రసాద్, పెద్ద పప్పూరు ఎం ఈవో-2 ఓబుళపతి, రాష్ట్ర పరిశీలకులు అబ్రహం లింకన్, కృష్ణదర్శ, రిసో ర్స్ పర్సన్లు, పలువురు కేజీబీవీ ఎస్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీలో ఎక్కడ నిధులు దుర్వినియోగం జరగాలేదు

## చేసిన ప్రతి పనికి బిల్లులు ఉన్నాయి - అధికారులు ఇచ్చిన నోటీసులకు వారంలో సమాధానం ఇస్తాం, గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి


సుగాలి పద్మావతి

అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితలో ఎక్కడ ఒక రూపాయి కూడా నిధులు దుర్వినియోగం కాలేదు చేసిన ప్రతి పనికి బిల్లులు ఉన్నాయని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగాలి పద్మావతి మాట్లాడుతూ పంచాయితీలో తీర్మానాలు లేకుండా నిధులు చెల్లింపులు చేశారని డిపిఓ కార్యాలయం నుంచి ముగ్గురు పంచా యితీ కార్యదర్శులకు, ఒక ఈఓఆర్‌డికి వారితో పాటు సర్పంచ్‌గా నాకు నోట సులు పంపించి వారంలో ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని కోరారని అధికారులు ఇచ్చిన నోటీసులకు ఖచ్చితంగా వారంలో సమాధానం ఇస్తామ న్నారు. పంచాయితీలో ఎక్కడ తీర్మానాలు లేకుండా కాని, బిల్లులు లేకుండా కాని ఎవరికి ఒక రూపాయి కూడా చెల్లించలేదని చేసిన ప్రతి పనికి తీర్మా నాలు ఉన్నాయి వాటీతో పాటు బిల్లులు ఉన్నాయని ఎక్కడైన అధికా రుల ప్రొసిజర్ ల్యాప్స్ ఉండవచ్చు తప్ప మరోకటీ ఏమి లేదని అధికారులు అడిగిన ప్రతి అంశానికి మేము సమాధానం చేప్పుతామన్నారు.

నా భర్త ఖాతా కు డబ్బులు జమ అయినందని అధికారులు తెలిపారు కాని పంచాయితీలో పని చేసే కార్మికులకు దసరా రోజు దుస్తులు, నిత్యవసర సరుకులు, సోపులు, నూనె డబ్బులు తీసుకవచ్చి సమయంలో దుస్తుల యజమాని నా అకౌంట్‌లోకి బిల్లులు పెడితే నాకు జీఎస్టీ పడుతుంది నేను నష్టపోతాను అని చెప్పడం వలన కార్మికులకు దసరా రోజున ఇచ్చి దుస్తుల బిల్లు నా భర్త అకౌంట్‌లో వేసుకుని ఆడబ్బును డ్రా చేసి తిరిగి దుస్తుల యజమానికి చెల్లించడం జరిగి ంది దుస్తుల యజమానికి చెల్లించిన డబ్బుకు కూడా పైసతో సహ బిల్లు ఉన్నా యని వాటీలో నా భర్త నిధుల్లో ఎటువంటీ దుర్వినియో గం చేయా లేదన్నారు. విద్యుత్ పరికరాలకు, బ్లీచింగ్ కొనుగోలు కు, నీటి సరఫరాతో పాటు ట్రాక్టర్లకు ట్రైర్ల కొనుగోలుకు నిధులు మళ్లించారనందని ఆవస్తామని వాటీ అన్నీటికీ కూడా తీర్మానాలు చేసి బిల్లు చెల్లించడం జరిగింద న్నారు. నేను సర్పంచ్‌గా గెలిచిన మొదటీ సంవత్సరంలో పాలనపై అవగాహన లేకపోవడంతో మా గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ నరేం ద్రరెడ్డి, వైఎస్ ఎంపిపి బాలాజీ వారికి అనుకూలమైన వారితో పనులు చేసించి చేసిన పను లకు బిల్లు పెట్టించుకోవడం జరిగిందన్నారు. పంచాయితీ నిధులు దుర్విని యోగం అయి ఉంటే మొదటగా ఉప సర్పంచ్, వైఎస్ ఎంపిపిలకు నుకూల మైన వారు పనులు చేసి బిల్లు తీసుకో వడం జరిగిందని కాదా మరి వారు కూడా ఇందులో భాగస్వాములేకాదా అని ఆమె తెలిపారు. మాపైన కక్షతో కొంత మంది కావాలనే మాపైన లోకయుక్తలో నిధులు దుర్విని యోగం చేశారని ఫిర్యాదు చేసి మమ్మలను ఇబ్బందులకు గురి చేసి వారికి అనుకూ లంగా చేసుకోవాలని ప్రయ త్నించడం జరుగు తుంది తప్పు పంచాయితీలో చేసిన ప్రతి పనికి తీర్మా నాలు ఉన్నాయని చేసిన ప్రతి పనికి బిల్లు ఉన్నాయన్నారు. పంచాయితీలో కాంట్రాక్టర్లు ఎవరైన పనులు చేయ కుండా బిల్లు చేయించుకున్నట్లు అధికారుల విచారణలో తెలితే ఆ కాంట్రాక్టర్లతో తిరిగి డబ్బులు పంచాయితీ కట్టిస్తామన్నారు. పంచాయితీలో చేసిన ప్రతి పనికి తీర్మానాలు, బిల్లులు ఉన్నాయని వాటీని వారంలో అధికా రులకు సమాధా నంలో చేప్పుతామన్నారు.

# సంక్షేమం....అభివృద్ధి...వైఎస్సార్‌సిపితోనే సాధ్యం

## పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనన్నే కొనసాగాలి. వై ఏపి నీడ్స్ జగన్‌లో రూరల్ మండల వైఎస్‌ఆర్‌సిపి ప్రజాప్రతినిధులు.


ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు వైఎస్సా ఆర్‌సిపితోనే సాధ్యమని రూరల్ మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం అక్కంపల్లిలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నా యకులు నిర్వహించి వైఎస్సా ఆర్‌సిపి జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండా లంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా4 లక్షల ఉద్యో గాలు భర్తీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు. కుల, మత, పార్టీలు చూడకుండా ప్రతి ఇంటీకి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్ర బాబునాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలు స్తున్నాయన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎంపిపి వరలక్ష్మి ఈశ్వ రయ్య, మండల కన్వీనర్లు రాద మ్మ ధనుంజయ యాదవ్, సర్పంచ్ మల్లెల పుష్పావతి లింగ మయ్య, ఎంపిటిసి సంజీవ రా యుడు, గ్రామ కన్వీనర్ చంద్ర శేఖర్‌రెడ్డి,, వైకాపా నాయకులు బాబు, బండి రవికుమార్ ,సంజాయ్, సుకుమార్, కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు.


వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు అందజేస్తున్న దృశ్యం


వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు.అధికారులు

అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, కార్యదర్శి హిద యతుల్లా తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రం పేట గ్రామంలోని సచివాలయం4లో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, ఎంపిటీసి మహబూబ్‌బీ సాధిక్, ఎంపిడిఓ వై.పుల ్లయ్య ,కార్యదర్శి హిదయ తుల్లా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగ నీరీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల వ్యాప్తంగా ప్రతి ఇంటీకి వైద్య సిబ్బంది సందర్శించి బీపి, షుగర్, లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అ ందివడం జరుగుతం డడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ వహించలేదని జగనన్నకు రుణపడి ఉంటామ ంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులు 483 మందికి వివిధ రకాల వైద్య పరీ క్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు అందజేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్, ఎంహెచ్‌పి సిహెచ్ఓ షమీం తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు నాగరాజు, పరందామ, వెంకట రాముడు, చెన్నకేశవ, సచివాలయ కన్వీనర్లు, డాక్టర్లు, సచివాలయ ఉద్యో గులు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, వలంటర్లీ, పంచాయితీ సిబ్బంది, కార్మికులు ,ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించండి

## - డిసెంబర్ 8 నుంచి సమ్మెలోకి - అంగన్‌వాడీ వర్కర్ల కార్యదర్శి కె.రమాదేవి


సిడిపిఓకి సమ్మె నోటీసు అందిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

అంగన్‌వాడీల సమస్యలు పురిష్కరించాలని డిసెంబర్ 8వ తేది నుంచి జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్ల కార్యదర్శి రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో సిడిపిఓ ఉమా శంకరమ్మకు తమ డిమాండ్లతో కలిగిన నోటీసును అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూ టీని అ మలు చేయాలి, రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లను తక్షణమే మె యిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలి, రిటైర్డ్‌మె ంట్ 5 లక్షలు పెంచాలి, ఆకరి వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లను నిబంధనలను రూపొందించాలి, రాజకీయ జోక్యం అరిక ట్టాలి. ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలి, సర్వీసులో ఉండి చనిపో యిన వారికి ఒకరికి ఉద్యో గం ఇవా ్వలి, భీమా అమలు చేయాలి, ప్ర భుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఉద్యో గ వస్సును 62 సం వత్సరా లకు పెంచాలి, వైఎస్‌ఆర్ సంపూర్ణ పోష ణ మెనూ చార్జీలు పెంచాలి, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాల న్నారు. అనంతరం సిడిపిఓకు సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ వర్కర్లు భారతి, ప్రమీళ, జమున, శకుంతల తదిత రులు పాల్గొన్నారు.

# కమ్మూరులో అంగరంగ వైభవంగా జగనన్నే ఎందుకు కావాలి



కమ్మూరులో అంగరంగ వైభవంగా జగనన్నే ఎందుకు కావాలి

కూడేరు, నవంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని కమ్మూరు సచివాలయం పరిధిలో సర్పంచు రంగారెడ్డి, వైస్ ఎంపిపి దేవా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి ఘనంగా జరిగింది. మొదట ముఖ్య అతిథులుగా ఎంపిపి నారాయణరెడ్డి, పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి జెసిఎస్ కన్వీనర్ దేవేంద్ర, సింగిల్ విండో చైర్మన్ వడ్డే గంగాధర్ జనరల్ సెక్రెటరీ తోపుదుర్తి రామాంజినేయులు అందరూ కలిసి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఊరి మధ్యలో వైఎస్‌ఆర్‌సిపి జెండాను బైరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వాలెంటీర్లతో కలిసి ప్రతి కుటుంబంనకు పోయి గత ప్రభుత్వంనకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంకు తేడా గమనించగలరని కోరారు. ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరల జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తు మా బాధ్యత

## - ఏడిసిసి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి
## - ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీర


బ్యాంకు అందిస్తున్న సేవలను వివరిస్తున్న లిఖిత, పామిడి వీర

పామిడి, నవంబర్ 21 ప్రభాతవార్త

మీ భవిష్యత్తు మా బాధ్యత అని ప్రజలంతా ఏడిసిసి బ్యాంకు ఖాతాదా రులై బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి సాధించాలని ఆ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు పిలు పునిచ్చారు. మీ భవిష్యత్తుకి మా సహకారం సమైఖ్య డిపాజిట్ సేకరణ కార్య క్రమంలో బాగంగా మంగళవారం ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజ నేయులు పట్టణంలోని పలువురు ప్రముఖులను కలిసి బ్యాంకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మీ డిపాజిట్లపై అత్యదిక వడ్డీ ఇస్తున్న ఘనత అనంత పురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు మాత్రమే దక్కుతుందన్నారు. సహకార మిత్ర గోల్డ్‌లోన్ పథకం కింద బంగారంపై ఒక గ్రాముకు అధిక మొత్తం రుణ సౌకర్యం రూ.5 లక్షల ఇవ్వబడుతుందని ఉచిత పిఎంఎస్‌బివై భీమా సౌక ర్యం సైతం ఉందన్నారు. సహకార సమైఖ్య క్యాంపైన్ ద్వార సున్నా బ్యా లెన్స్‌తో ఖాతా, రూపే డెబిట్‌కార్డు, రూ.2 లక్షల ఉచిత ప్రమా దభీమా కల్పించటం జరుగుతుందని ఇది 2024 జనవరి 30 వరకూ కాల పరిమితి ఉంటుందన్నారు. ఇది వరకూ ఎన్నడూ లేనివిధంగా ఏడిసిసి బ్యాంకును ఆదర్శంగా తీర్చిదిద్దు తూ మరింత పురోగతి సాధిం చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకించి మా హాయ ంలో ఇటీవల పామిడి బ్రాంచ్ రూ.50 కోట్ల లావాదేవీల మైలురాయిని చేరుకోవటం శుభపరిణామం అన్నా రు. ప్రతిఒక్కరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుని రుణాలను పొ ందుతూ ఆర్థికాభివృద్ధి సాధించాల్సి న అవసరం ఎంతైనావుందన్నారు. ఈకా ర్యక్రమంలో బ్యాంకు మేనేజర్స్ జానకిరామ్‌రెడ్డి, సునీత, సిబ్బంది మనోహ ర్, భరత్, జగదీష్, శ్రీనివాసులు, మంజుల, మహాలక్ష్మి, చలపతి ు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సెంటర్‌పైన స్టింగ్ ఆపరేషన్ చేసిన సిపిఎం నేతలు


స్టింగ్ ఆపరేషన్ చేసిన సిపిఎం నేతలు

అనంతపురం అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో విచ్చల విడిగా మహిళల పట్ల స్కానింగ్ సెంటర్ల, ప్రైవేట్ ఆసుపత్రిలో లింగ నిర్ధారణల పేరుతో దోపిడిలు చేస్తున్నాయని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతపురం నగరంలో ఎర్రనేల కొట్టాల దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా, చదువు అర్హతలు లేకున్నా సురేష్‌కుమార్ అనే వ్యక్తి రోజుకు పదుల సంఖ్యలో మహిళలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ వేల రూపాయలను అక్ర మంగా సంపాదిస్తున్నారని, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని విమర్శి ంచారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్టింగ్ ఆపరేషన్ ద్వారా స్కానింగ్ చేస్తున్నటువంటి వారిని, పరికరాలను, డీఎం అండ్ హెచ్ఓ రెవెన్యూ అధికారులకు, పోలీసులకు పట్టించడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ వారు చేస్తున్నటువంటి వైద్యం పట్ల ఆశ్చరార్యన్ని వ్యక్తం చేస్తూ ఏ మాత్రం చదువు లేకున్నా లింగ నిర్ధారణ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని ప్రశ్నిం చారు. ఇలాంటి వారికి ఎక్కడి నుంచి పేషెంట్స్ వస్తున్నారని, అలా పం ి స్తున్నటువంటి ఆసుపత్రి మీద దాడులు చేస్తామని, వారి సర్టిఫికెట్లు, ఆసుపత్రి సీజ్ చేస్తామని హెచ్చ రించారు. సీపీఎం పార్టీ నాయ కులు మాట్లాడుతూ.. ఇదో పెద్ద మాఫియాగా అనంతపురం లో వర్ధిల్లుతున్నదని కావున అధికా రులు ఇలాంటి మాఫియా పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, పర్వీన్, సిపిఎం పార్టీ నగర నాయకులు వలి, వెంకటేషు, జీవా, ఇస్మాయిల్, ఫక్రూ, నారాయణపురం ఇమా మ్ భాష పాల్గొన్నారు.

# కులగణన సర్వేపై శిక్షణ తరగతులు


సమావేశంలో పాల్గొన్న అధికారులు

బుక్కరాయసముద్రం, నవంబర్ 21 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ సచివాలయం సిబ్బంది, వాల ంటీర్లకు, మండల స్థాయి సూ పర్వైజర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఓ అశోక్‌కుమార్, ఎంపిడిఓ తేజోత్స్న, తహశీల్దార్ రమా దేవి ,ఏఎస్ఓ పోతిరెడ్డి ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఈ నెల 27వ తేదినుండి కులగణన సర్వే ప్రారంభం అవుతుంది కులగణన సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే ఎలా నిర్వహించాలి అనే విషయాల పైన, యాఫ్ ఎలా వాడాలో ఏ ఫార్మాట్లో నిర్వహిం చాలో అనే విషయాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సర్వే వారం రోజుల్లో మండల వ్యాప్తంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.

# తెలంగాణలో బిజెపి విజయం తథ్యం

## - కనంపల్లి చిరంజీవిరెడ్డి


కేంద్ర మంత్రితో కలిసి ఎన్నికల ప్రచారంలో బిజెపి నేత చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 21 ప్రభాతవార్త

తెలంగాణలో భారతీయ జన తాపార్టీ అధికారంలోకి రావ డం తథ్యమని బిజెపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కనంపల్లి చిరంజీవిరెడ్డి ధీమా వ్యక్తం చేశా రు. తెలంగాణ ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఆయన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామ్‌తో కలి సి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అందులో భాగంగా జూబ్లీ హీల్స్ బిజెపి అభ్యర్థి దీపక్‌రెడ్డి తరపున ఆయన ఇంటింటి ప్రచారంలో మంగళవారం పాల్గొన్నారు. బిజెపికి అనూహ్య ఆదరణ లభిస్తోందని అత్యదిక స్థానాల్లో బిజె పి అభ్యర్థులు గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# 30 మంది కెజిబివి గెస్ట్ టీచర్లకు నియామక ఉత్తర్వులు


నియామక పత్రాలు అందజేస్తున్న సెక్రెటరీ మధుసూధన్‌రావు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

ఏపి సమగ్ర శిక్ష ఉమ్మడి అనం తపురంజిల్లా ఆధ్వర్యంలో కెజిబి విలో ఖాళీగా ఉన్నటువంటి పిజి టి, సిఆర్‌టి పోస్టులను గత రెం డు సంవత్సరాల నుంచి 2021 -22, 2022-23 కెజిబి విలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేసిన వారికి సీనియారిటీ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తూ అర్హత కలిగిన 30 గెస్ట్ సిఆర్‌టి, గెస్ట్ పిజిటిలుగా సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు, జిల్లా కలెక్టర్ అండ్ చైర్మన్ ఆదేశముల ప్రకారం ఎంపిక చేసిన వారికి మ ంగళవారం కెజిబివిల సెక్రెటరీ మధు సూధన్‌రావు చేతుల మ ఈదుగా ఉత్తర్వులు అందజేశారు. నియామక ఉత్త ర్వులు పొందిన వారు వెంటనే కెజిబివిల్లో విధులలో చేరాలని ఏపిసి జె.వరప్రసాదరావు, జిసిడిఓ మహేశ్వరి తెలియజేశారు.

### ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు సర్వం సిద్ధం.. వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరంనకుగాను జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) (ఆదివారం) ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00గంట వరకు జరుగునని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కార్యాలయం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

# అధికారం మీదే..

**( మొదటి పేజీ తరువాయి )** లక్ష్మీనరసింహస్వామి ఆలయం గురించి ఉత్సవాలు, స్వామివారి ఆదాయ వనరులు, అభివృద్ధి గురించి కానీ ఎవరు ఎవరికి సమాధానం చెప్పాల్సి న అవసరం లేదని, వచ్చే రో జుల్లో ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఎన్నికల ముందు పెయిడ్ ఆర్టికల్స్ వస్తాయని, 8 నెలల ముందే పెయిడ్ ఆర్టికల్ రాయించుకున్న దరిద్రుని నియోజకవర్గంలో ఈయననే చూస్తున్నామని ఎమ్మెల్యేను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. మీ అభివృద్ధి గురించి జీమాన్ సర్కిల్ నుంచి మొదలు పెట్టి ఎన్‌పికుంట సోలార్ వరకు రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్దామని, ప్రజలు ఎవరికి బుద్ధి చెబుతారో వారు రాజకీయ సన్యాసం తీసుకోవాలని సవాల్ విసిరారు. ప్రజలను మనతో కలుపుకుని రాజకీయ నిర్ణఆలు అభివృద్ధి భాగస్వామ్యం చేస్తేనే దానిని అభివృద్ధి అంటారని, ఈ విషయం గుర్తించుకుంటే మ ంచిదన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని చేస్తే దానిని అభివృద్ధి అనరన్నారు. యోగ్యత ఉండే ప్రజా ప్రతినిధి అయితే రోడ్డు నిర్మాణంలో ప్రైవేట్ ఆస్తులు కలిగిన వ్యక్తులకు 2013 భూ సేకరణ చట్టం కట్టుబడి చేసి డబ్బులు చెల్లించి ఉంటే బాగుండేదన్నారు. ప్రనజలకు డబ్బు చెల్లించి రోడ్డు నిర్మాణాలు చేపడితే మ ంచిదన్నారు. అభివృద్ధికి వ్యతిరేకం కాదని ప్రజలకు నష్టం కలిగిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. నిబద్ధతతో నిజాయితీగా మాట్లాడాలని, సిగ్గు లేకుండా గాండ్ల పెంటకు నీళ్లు తీసుకొసుత్న్నామని చెప్పడం ఎంత వరకు సమంజసమో తెలపాలన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు తాము రోడ్డుపైకి వచ్చి నిరసనలు చేస్తే తప్పా ప్రారంభించలేదన్నారు. మద్యపాన నిషేదం, అభివృద్ధిని విస్మరించి సంక్షేమం పేరుతో దో పిడి, ఇసుక ద్వారా అక్రమ సంపాదన, మద్యపాన అక్రమ సంపాదనలో ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. సామాజిక సాధికార బస్సు య ఆత్ర కదిరి నియోజకవర్గంలో రాలేదని, ఇక్కడ బిసిలు లేరా అని అడికూడా తెచ్చుకోలేని పరిస్థితుల్లో రాజకీయాలు చేస్తున్నారనని ఆరోపించారు. బెయిల్ ఇచ్చే క్రమంలో హై కోర్టు చేసిన వా ్యఖ్యలకు చాలా ప్రాధాన్యత సంతరించుకుందని, వైసీపీ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. సజ్జల రామకృష్ణ మాట్లాడిన మాఆటలు ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. వంద రోజులు ఉంది మిత్రమా అపద్దాలు మాట్లాడవద్దు కబ్జాలు, గాండ్లపెంటకు నీళ్లు, బైపాస్ రోడ్డు గురించి మాట్లాడవద్దు అధికారం అడ్డం పెట్టుకుని అధికార పార్టీ నాయకులు చేసిన అవినీతి అక్రమాలు, కబ్జాలు, ప్రభుత్వం వచ్చిన తర్వాత మా చర్యలే సమాధానం చెబుతాయి. దానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నామన్నారు.

# అసమ్మతీయుల ప్రచారానికి అధిష్టానం బ్రేక్

**( మొదటి పేజీ తరువాయి )** ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే దీపికతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొంటున్న కొందరు నాయకులు కూడా లోపాయి కారిగా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ డబుల్ గేమ్ ఆడుతు న్నారన్న ఆరోపణలు వున్నాయి. నియోజకవర్గంలో ప్రదాన సామాజిక వర్గాలైన బో య, ముస్లిం, ఆర్యవైశ్యులు, చేనేతలు తదితర వారిలో పార్టీ కమిటీల పద వులు, నామినేటెడ్ పదవులు లభించేలా సమతూకం పాటిస్తున్నారని అభిన ందనలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ పట్టణ, మండల కన్వీనర్ల పోస్టులు, మార్కెట్‌యార్డు కమిటీ, దేవాలయాల పాలక మండళ్లలో ప్రాధాన్యత కల్పిం చారు. అన్ని వర్గాలను కలుపుకుని పోవడంలో దీపికావేణు ఇంకా సక్సె స్ కాలేకపోతున్నారన్న ఆరోపణలపై కార్యకర్తలు కొందరు స్పందిస్తూ హిందూ పురంలో విపక్ష పార్టీల గ్రూపు కొట్లాటలతో టిడిపి 40 ఏళ్లుగా గెలుస్తుండగా అప్పటి కాంగ్రెస్, నేడు వైసిపిలో గ్రూపులను ఎవరు ఏకతాటిపైకి తేలేక పో యారని వైసిపి పార్టీలో ఏ నాయకుడు కూడా వాటిని పరిష్కరి ంచలే కపో యారని వారు గుర్తు చేస్తున్నారు. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా కేవలం ఐదు నెలల కిందట బాధ్యతలు తీసుకున్న దీపికవేణు ఇంత తక్కువ వ్యవ ధిలో గ్రూపు తగాదాలను ఏకం చేయలేక పోతున్నారని విమర్శించడం ఏమిట ని వారు ప్రశ్నిస్తున్నారు. రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా హిందూపురంపై ఫోకస్ పెట్టిన విష యం తెలిసిందే. అభ్యర్థి దీపికవేణు గెలుపే ధ్యేయంగా వ్యూహం రూపొం దిస్తు న్నారు. పార్టీలో పనిచేస్తున్న వారు ఎవరు. వ్యతిరేక చర్యలకు పాల్పడు తూ నష్టం కలిగిస్తున్న వారు ఎవరు అని నిశితంగా గమనిస్తున్నట్లు సమాచా ం. మరోవైపు ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి దారులు, పార్టీ కోసం సైనికుల్లా పనిచేస్తున్న క్యాడర్ సహకారంతో రాబోయే ఎన్నికల్లో గెలుపొందుతామని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# తెలుగుభాష అమలును పటిష్టంగా చేయాలి

**( మొదటి పేజీ తరువాయి )** న్యాయపరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ భాషాభిమానాన్ని ప్రోది చేసుకోవాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులోనే బోర్డు వుండాలని, అవసరమైతే కింద ఇంగ్లీష్‌లో పేరు పెట్టుకోవచ్చన్నారు. ఆరోగ్యం, ఆనందం, సంస్కృతి కాపాడడం కోసం అందరూ తెలుగులోనే మా ట్లాడాలని, తెలుగు కీర్తిని ప్రపంచ స్థాయిలో చాటి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా తెలుగు పదాలు, వాడుకభాష తదితర అంశాలపై అవగాహన కల్పిం చారు. అనంతరం కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో తెలుగుభాషలో ఉత్తర ప్రత్యుత్తరాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. జిల్లాలో కూడా తెలుగు సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఖ్యాతి చెందిన తెలుగుభాషలో తెలుగు వారిని ప్రోత్సహించేలా వారిని సత్కరించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లకు తెలుగుభాషపై శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామని తెలుగుభాషాభివృద్ధికి మరింత కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబుకు జిల్లా కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిపిఓ ప్రభాకర్‌రావు, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరమ్మ, మెప్మా పిడి విజయలక్ష్మి, డిటిసి వీర్రాజు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, డిఎస్ఓ శోభారాణి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్‌రెడ్డి, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, కలెక్టరేట్ ఓఎ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పుణ్యవతి, స్పందన తహశీల్దార్ మారుతి, తహశీల్దార్ బాలకిషన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

04ATP21_04ATP21.qxd 21-11-2023 PM 10:43 Page 1



# మంత్రి చేతులు మీదుగా నూతన సచివాలయం ప్రారంభం

శెట్టూరు, నవంబర్ 21 ప్రభాతవార్త

శెట్టూరు మండలం కైరేవు గ్రామంలో నూతనంగా నిర్మించబడిన గ్రామ సచివాలయాన్ని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్‌చేతుల మీదుగా నూతన సచివాలయ భవనన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యమే జగనన్న లక్ష్యంలో భాగంగా, సచివాలయ వ్యవస్థని ముఖ్యమంత్రి తీసుకొచ్చి, గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఈ గ్రామ వ్యవస్థ పని చేస్తోందని, అందుకు గ్రామ సచివాలయం మూలమన్నారు. నియోజకవర్గంలో 114 చెరువులకు నీళ్ల ఇవ్వడమే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని 30వేల మంది రైతులు వివిధ రాష్ట్రాలకు వలస కూలీలుగా వెళ్లి అక్కడ పని చేసుకుంటున్నారని వాళ్లని మరలా నియోజకవర్గానికి రప్పించి రైతులని రాజు చేయడమే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రజల సొమ్మును దోచుకున్నందుకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు జైల్లో ఉన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ ఏదైతే ఉందో ప్రస్తుతం అదే బడ్జెట్ ఉ న్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్ ఆ బడ్జెట్ నంతా ప్రజల సంక్షేమానికి కేటాయిస్తే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గతంలో, ప్రజా సొమ్మును దోచుకున్నందు కే జైల్లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ, జీఎస్ఎస్ కన్వీనర్ పెరుగుపాళెం సర్పంచు తీన్మార్ తిమ్మరాజు, తహశీల్దార్ పనికు మార్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రఘురామరాజు, సర్పంచులు, ఈరన్న, సింగారి వన్నూరుస్వామి, పాలయ్య శెట్టూరు మాజీ సర్పంచు బొమ్మాజీ రమేష్, ఎంపిటిసి ముత్యాలు కోఆప్షన్ మెం బర్ వన్నూర్ అలీ వైఎస్ఆర్ సిపి నాయకులు, మిద్దెసుధాకర్, బాలాజీ, టైగర్ వన్నూరుస్వామి, పోస్ట్ రామకృష్ణ విరూపాక్షి, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

# లారీ వెళ్తుండగా కుప్పకూలిన బ్రిడ్జి.. వరిధాన్యం నీళ్లపాలు

రాయదుర్గం, నవంబర్ 21 ప్రభాతవార్త:

కణేకల్లు మండల కేంద్రంలోని కణేకల్లు-గంగలాపురం వెళ్లే రహదారిపై గతంలో ఏర్పాటు చేసిన బ్రిడ్జి ఒక్కసారిగా కుప్ప కూలింది. మంగళవారం ఉదయం గంగలాపురం నుండి కణేకల్లుకు వరి ధాన్యంతో వస్తున్న ఈచర్ లారీ బ్రిడ్జి మీదకి రాగానే ఒక్కసారిగా కుప్ప కూలడంతో డ్రైవర్ అప్రమత్తమై ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు.

**ప్రజా ప్రతినిధుల అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం వల్లే వంతెన కూలీ పోయింది - కాలువలు బ్రిడ్జిలు ఆధునీకరణ పై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు... మాజీ మంత్రి కాలవ ఆరోపణ**

శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలఉు కాలువలు ఆధునీకరణ పై ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని బాగుచేయాలన్న ఆలోచన లేదని, ప్రజా ప్రతినిధుల అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం వల్లే వంతెన కూలీ పోయిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. మంగళవారం కణేకల్లు-గంగలాపురం బ్రిడ్జి కూలీ పోవడంతో వెంటనే ఆయన అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితమే ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని ఆధునీకరణ పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ ప్రమాదానికి కారణమన్నారు. ప్రయాణికులు ఉన్న బస్సు లేదా ఆటోలకు ఈ ప్రమాదం జరిగి ఉంటే ఎంత నష్టం జరిగి ఉండేదోనని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి బ్రిడ్జిక్ ప్రత్యామ్నాయంగా కొత్త బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సి ఉంది ఆధునీకరణ పనుల్లోనే ఈ బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదన ఉం ది. మరి ఎందుకు చేయలేదు, అధికారుల పేర్లు చెప్పాలి అన్నారు. ఇప్ప టికైనా నిర్లక్ష్యం మాని బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టి గంగ లాపురం, లచ్చుమర్రి తదితర గ్రామాలకు రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల దర్గాహోన్నూరు గ్రామంలో వంతెన కూలీ పోతే స్వయంగా రైతులే చందాలు వేసుకుని దానిని నిర్మించుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యంగా ఎమ్మెల్యే కాపునకు హెచ్చెల్సీ ఆధునీకరణ పనులపై, వంతెనలపై శ్రద్ధ లేక పోవడం అత్యంత భాద్యతరహిత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు లాలేప్ప, హనుమ ంతరెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ ఆనందరాజు, కలేకుర్తి సుదర్శన్, చాంద్ బాషా, రైస్‌మిల్ చంద్ర, రామప్ప, నాగరాజు, యువత అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న కాలవ



బ్రిడ్జి పడిపోవడంతో ఇరుకున్న వాహనం

# వై ఎపి నీడ్స్ జగన్.. మరొక్కసారి జగనే అవసరం

## - ఎమ్మెల్యే తిప్పేస్వామి - జగన్‌ను ఆశీర్వదించండి.. సంక్షేమాన్ని సంవృద్ధిగా పొందండి

అగళి, నవంబర్ 21 ప్రభాతవార్త

వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం ఇనగలూరు పంచాయితీ కేంద్రంలో మంజుళ నటరాజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే తిపేస్వామి జ్యండా ఆవిష్కరణ అనంతరం మహిళలు హారతులు పట్టి తిప్పే స్వామిని ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నాలుగున్నరేల్లలో పంచాయితీ పరిధిలో చేసిన అభివృద్ధి బోర్డును ప్రారంభఙంచారు. అనం తరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రసగించారు. వైఎపి నీడ్స్ జగన్ అంటే తప్పకుండా జగనే మరొక్కసారి ముఖ్యమంత్రి కావాలని, అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించడం అతని వల్లే సాధ్య మని ఆయన అన్నారు. రూ.2.36 కోట్లను ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆసరా, చేయూత, రైతు భరోసా, పెన్షన్లు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలకు ఖర్చు చేశారని ఆరోగ్య శ్రీలో వెయ్యిరూపాయల ఖర్చు దాటి వారికిరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, అంగన్‌వాడీలకు ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ది సంక్షేమాన్ని చూసి మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి జగన్‌ను, ఎమ్మెల్యేగా నన్ను ఆర్వేదించాలని కరు. ఈ కార్యక్రమంలో ఏసి నాగరాజు, ఏపిఎం సురేష్, నాయకులు, సర్పంచులు నటరాజు, వెంకటస్వామి, శివన్న, కిష్టప్ప, కోఆప్షన్ మెంబర్ నసీర్, కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ బిదు రమ్మ చంద్రప్ప, సతీష్, మండల ఉపాధ్యక్షులు విమల ఆరాధ్య, గిరీష్‌గౌడ్, మైలారప్ప, హనుమం తరాయ ప్పలు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

# సంక్షేమ సారథిని మరోసారి ఆశీర్వదించండి - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, నవంబర్ 21 ప్రభాతవార్త

నాలుగున్నరేళ్ల కాలంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తరిమెల చింత మేకల గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆమె చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలు సుకున్నారు. నాలుగేళ్లలో ప్రనభుత్వం నుంచి పొందిన లబ్ధిని ఆయా కుటుంబాలకు బుక్‌లెట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. గత టిడిపి ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చ ప్రజలను మసం చేసిన విధానాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన అనంతరం సంక్షేమ పథకాలు ఏ విధందగా ఇంటి వద్దకు అందుతున్నాయో బేరీజు వేసుకుని ప్రజలు రానున్న ఎన్నికల్లో వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుప కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహా దారులు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్స న్ సిహెచ్.ప్రమీళ, ఎంపిపి యోగేశ్వరి, శకుంతల, రాష్ట్ర గనులు డైరెక్టర్ జయప్రద, భాస్కర్‌రెడ్డి, గ్రామ సర్పంచు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త

పేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 9,24 వార్డుల్లో మంగళవారం మున్సిపల్‌చైర్‌పర్స న్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు వరలక్ష్మి యాదవ్, పద్మలతారెడ్డి, ఎంపిపి విశాలాక్షి, గుంతకల్లు వైస్‌చైర్మన్ నైరుతిరెడ్డి, జిల్లా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు మంజునాథ్‌రెడ్డిలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఆరా తీశారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే పలువురికి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డుచైర్మన్ సునీలాయాదవ్, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, వైకాపా కన్వీనర్లు హుసేన్ పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు దాసరి పుష్పావతి, లక్ష్మీరాణి, అంజల, నరే ష్, నజీర్, ఖాజాఖాన్, వెంకటసుబ్బయ్య, వరదరాజులు, జిల్లా నాయకులు రాజ్‌కుమా ర్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, పివి రంగారెడ్డి, గురుప్రసాద్ యాదవ్, రమేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, మల్లయ్య యాదవ్, డిష్ అన్వర్, బేడల వెంకటరాముడు, జీపు రమణ, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్న దృశ్యం

# మాజీ మంత్రి కాలవకు ఘన సన్మానం

రాయదుర్గం, నవంబర్ 21 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా ఎస్సీ సెల్ అదధికార ప్రతినిధిగా నియోజకవర్గంలోని హనకనహాళ్ గ్రామానికి చెందిన వెట్టి ఆంజిబాబుని నియమించినందుకు మంగళవారం పట్టణంలోని మాజీ మంత్రి నివాసంలో తెదేపా పార్టీ నాయకులు టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులను ఘనంగ సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండల కన్వీనర్ లాలేప్ప, హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ ఆనంద్‌రాజు, మాల్యాం య ల్లప్ప, వాల్మీకి సాధికార సమితి కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున, నియోజకవర్గ అధ్య క్షుడు ఆనంద్, బిటిపి సీనియర్ నాయకుడు చిన్నకృష్ణ, గుమ్మ ఘట్ట ఐటిడిపి మండల అధ్యక్షుడు బిటిపి రవిచంద్ర, బిటిపి మంజు నాథ, ఆటో మల్లెష్, కాడేసిద్దప్ప, అనుమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రిని సన్మానిస్తున్న తెదేపా నాయకులు

# నేడు బొమ్మనహాల్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 21 ప్రభాతవార్త

బుధవారం బొమ్మనహాల్‌లో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ప్రతివారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా బొమ్మనహాల్ మండల ప్రజల కోసం ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బొమ్మనహాల్ మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఉదయం 9.30 గంటలకు జగనన్నకు చెబుదాం, స్పందన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటార న్నారు. ఈ కార్యక్రమాన్ని బొమ్మ నహాల్ మండల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

# మత్స్యకారులకు మరింత ప్రోత్సాహం

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్‌పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 21 ప్రభాతవార్త

మత్స్యకారులకు అవసరమైన మరింత ప్రోత్సాహం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్‌హాల్ వద్ద ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు ద్విచ క్ర వాహనాలను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను మత్స్యకార కుటుంబాలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతమై ప్రతి ఒక్కరూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. చేపలు తినడం వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలను అందరికి తెలియచేయాలని, చేపల పెంపకాన్ని మరింత ప్రోత్సహించా లన్నారు. కొత్త సాంకేతికను ఉయోగించుకుని చేపలను నాణ్యతగా తయారు చేసుకోవాలని, వాటికి మార్కెట్ ధర కూడా బాగుంటుందన్నారు. రైతులు ముందుకు వస్తే మరిన్ని మినీ ఫిష్‌ఔట్ లెట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారా మంచి లబ్ది పొందవచ్చన్నారు. ఈ విషయమైన వినియోగదారులకు అవగాహన తీసుకరావాలని డిమాండ్ వున్న ఫిష్‌ను తయారు చేసేందుకు ముందుకు రావాలన్నారు. స్థానిక రకాలను మరింత ప్రోత్సహించాలన్నారు. ఫ్రాన్స్ మార్కెట్ అభివృద్ధి చెందుతుందని, ఫిష్ ఫాండ్స్‌ను ప్రైవేటుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మత్స్యకారులు ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. వాటిని పరిష్కరి ంచేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ సత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారలకు అందిస్తున్నారన్నారు. కులం, మతం, ప్రాంతం చూడ కుండా ప్రతి ఒక్కరికి ఉన్నత విద్య అందించాలని అమ్మఒడి పథకం కింద 15 వేల రూపాయలు అందిస్తున్నారని, విద్యా వసతి దీవెన పథకాలను సిఎం అమలు చేస్తు న్నారని ఆయా పథకాలను సద్వి నియోగం చేసుకుని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ కా ్యంపులు కూడా మత్స ్య కారుల కుటుం బాలు ఉయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా 75 వేల రూపాయల విలువ చేసే 6 ద్విచక్ర వాహనాలను 40 శాతం సబ్సిడీతో చేపలు అమ్ముకునే లబ్దిదారులకు జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్‌చైర్‌పర్స న్‌లు పం పిణీ చేశారు. అనంతరం చిన్న తరహా చేపల మార్కెట్ నిర్వహిస్తున్న లబ్దిదారులకు మెమొంటోలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఎడ్డిఒలు ఆసిఫ్, లక్ష్మినారాయణ, పక్కీరప్ప, పెద్ద బాబునాయుడు, సత్స్య శాఖ సిబ ్బంది షెహిన్ ఖాన్, మత్స్య సహకార సంఘాల మాజీ అధ్యక్షులు అంకె పోతన్న, బాల నరసింహులు, గోవర్ధన్, మ త్స్య సహకార సంఘాల అధ్యక్షులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారునికి స్కూటర్ అందచేస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్‌పిచైర్ పర్సన్ బోయ గిరిజమ్మలు

# అనంతపురం స్పోర్ట్స్ అకాడమీకి ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ (ఎఎఫ్‌సి) వారి ప్రత్యేక అవార్డు

## - క్షేత్రస్థాయి ఫుట్‌బాల్ అభివృద్ధిలో విశేష కృషికిగాను ఈ అవార్డు లభించింది - కౌలాలంపూర్‌లో జరిగిన 3వ ఎఎఫ్‌సి కార్యక్రమంలో అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఈ అవార్డును అందుకుంది

అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ యొక్క అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఎఎస్ఎ), ఆసియా ఫుట్‌బాల్ కన్ఫిడరేషన్ ద్వారా క్షేత్రస్థాయి ప్రత్యేక అవార్డు- 2023ను నవంబర్ 21న అందుకుంది. మలేరియాలోని కౌలాలంపూర్‌లో నవంబర్ 21 న ఉంచి 23వ తేది వరకు జరుగుతున్న 3వ ఎఎఫ్‌సి కాన్ఫరెన్స్‌లో నిర్వహించబడిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును అనంతపురం సో ్పర్ట్స్ అకాడమీ డైరెక్టర్‌సాయి కృష్ణ పుల్లూరు అందుకున్నారు. 2000 సంవత్సరంలో అనంతపు రంలో ప్రారంభమైన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, క్షేత్రస్థాయి ఫుట్‌బాల్ అభివృద్ధిలో విశేష కృషి చేసినందుకుగాను ఉత్తమ క్షేత్రస్థాయి ప్రాజెక్టుగా ఈ గుర్తింపును అందుకుంది. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని ఫుట్‌బాల్ ప్రోగ్రామ్‌కు ఆసియా ఫుట్‌బాల్ కన్ఫిడరేషన్ నుంచి ఉత్తమ క్షేత్రస్థాయి ఫుట్‌బబబాల్‌ప్రాజెక్టు కేటగిరి కింద ఈ ప్రత్యేక గుర్తింపును పొందడం చాలా సంతోషం. ఈ అవార్డు ప్రధానం చేసిన ఆసి యా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్యలకు కృతజ్ఞ తలు, అనంతపురంలో ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న భాగస్వాములందరికీ మా హృదయ పూర్వక క ృతజ్ఞతలు. ఫుట్‌బాల్ ద్వారా ఎక్కువ మంది పిల్లలను చేరుకోవడంలో మా ప్రయతా ్నలను మరింతగా ముందుకు తీసుకు వెళ్లడానికి ఈ గుర్తింపు మా బృందానికి గొప్ప ప్రేరణగా ఉపయోగపడుతుందని మేము నమ్ముతున్నాము అని అకాడమీ తరపున అవార్డు అందుకున్న ఏఎస్ఏ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు అన్నారు.

**అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఫుట్‌బాల్ ప్రోగ్రామ్ గురించి :** అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఫుట్‌బాల్ ప్రోగ్రామ్ భారతదేవంలోని గ్రామీణ వర్గాలలో సానుకూల మార్పును తీసుకురావడానికి క్రీఉడల సామర్థ్యాన్ని ప్రభావితం చేసే లక్ష్యంతో పని చేస్తుంది. నేడు, ప్రోగ్రామ్ మూడు-అంశాలతో పనిచేస్తుంది. ప్రవేశం, విద్య, సాధికారత. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం నుంచి ఫుట్‌బాల్ ప్రోగ్రాంలో భాగంగా క్షేత్రస్థాయి నుంచి క్రీడలకు ప్రాధాన్యత నిస్తూ, 26 క్షేత్రస్థాయి కేంద్రాలు, మూడు అభఙవృద్ధి కేంద్రాలు, అనంతపురంలో ఒక నివాస కేంద్రం (రెసిడెన్షియల్ అకాడమీ) ద్వారా 20,040 మంది పిల్లలు ఫుట్‌బాల్ క ఆర్యకలాపాలలో పాల్గొం టున్నారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఫుట్‌బాల్‌లో బాలికల భాగస్వామ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతుంది. తద్వారా వారు ఆడుకునే హక్కును వినియోగించుకునేలా చేస్తుంది. ప్రస్తుతం 927 మంది బాలికలు వివిధ స్థాయిలలో ఫుట్‌బాల్ ఆడుతున్నారు. ఈ అకాడమీ, దీర్ఘకాల భాగస్వామి అయిన ఫౌండేషన్ లాలిగా సహకారంతో 2019లో అనంతపురంలో భాలికల కోసం మొట్టమొదటి రెసిడెన్షియల్ ఫుట్‌బాల్ అకాడమీని ప్రారంభించింది. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ప్రోగ్రామ్‌లు పిల్లలు, యువతకు సంపూర్ణ అభ్యాసన వాతావరణాన్ని అందించే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. ఇక్కడ క్రీడలలో పాల్గొనడంతోపాటు విలువలతో కూడిన విద్య, జీవితాల అభ్యాస అనుభవాలను ప్రోత్సహిస్తుంది. అకాడమీ అన్ని కార్యక్రమాలు, కార్యక లాపాల ద్వారా క్రీడల్లో పాల్గొనడం, స్వచ్ఛంద నాయకత్వ అవకాశాల ద్వారా గ్రామీణ యువతకు బలమైన ఆత్మ విశ్వాసం, నాయకత్వ సామర్ా ్థలను పెంపొందించడానికి వీలు కల్పిస్తుంది. గత సంవత్సరాల్లో 161 మంది కోచ్‌లు, 181 మంది రిఫరీలు శిక్షణ పొందారు, 49 మంది కోచ్‌లు లైసెన్స్‌లను పొందేందుకు సహాయం చేశారు.

**రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు గురించి :** 1969 నుంచి, పిల్లలు, మహిళలు, వికలాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో భారతదేశ గ్రామీణ కమ్యునిటీల (సమూహాల) జీవన నాణ్యత మెరుగుదల కోసం పనిచేస్తున్న ఒక ప్రభుత్వేతర సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు(ఆర్డిటి) నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు, ఆసుపత్రులు, గృహ నిర్మాణం, వసతుల కల్పన, మరింత ఆరోగ్యకరమైన పర్యవరణంతో కూడిన సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ఆర్డిటి అమలు చేస్తుంది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభకు సానబెడుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 3800పైగా గ్రామాల్లో ఆర్డిటి పని చేస్తుంది. ఇతర వివరాలకు రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు కమ్యునికేషన్స్ మేనేజర్ ఎర్నెస్ట్ అభిషేక్ 94879 04247లో సంప్రదించాలన్నారు.









అనంతపురం స్పోర్ట్స్ అకాడమీకి ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ (ఎఎఫ్‌సి) వారి ప్రత్యేక అవార్డు అందుకున్న దృశ్యాలు

# కేజీబీవీ టీచర్ల పనితీరుపై సెక్రెటరీ ఆగ్రహం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త

కేజీబీవీల సెక్రెటరీ డి.మధుసూధన్‌రావు మంగళవారం రెండు కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట నగర శివారు రాప్తాడు కేజీబీవీని తనిఖీ చేశారు. 7వ తరగతి గదిలోకి వెళ్ళి ఐఎఫ్‌పి ఫ్యానల్లో పాఠ్యాంశాలను విద్యార్థులతో చదివించగా కొంత తడబడ్డారు. హిందీ టీచర్ స్వప్నతో హిందీ నోట్, వర్క్ బుక్‌లను చదివించగా...తప్పుగా చదివారు. అంతే కాకుండా నోట్ బుక్స్ కూడా కరెక్షన్ చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పదో తరగతి గదిలోకి వెళ్లి పలువురు విద్యార్థులను లేపి ఐఎఫ్‌పి ఫ్యానల్‌లోని పాఠ్యాంశాలను చదవమని చెప్పగా....కొందరిలో ముగ్గురు మాత్రమే బాగా చదివిచారు. మిగిలిన వారు తడబడ్డారు. విద్యార్థుల సోషియల్ నోట్ పుస్తకాలను పరిశీలిం చగా.. ..అంటరాని తనం సంఘాలను ఏర్పాటు చేయాలని విద్యార్థుల నోట్ బుక్స్‌లో ఉండటంతో సోషయల్ టీచర్ నిర్మల తప్పులు సరిదిద్దకుండా, టిక్కులు వేయయాన్ని సెక్రెటరీ గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేసి తీవ్రంగా పరిగణించారు. నోట్ బుక్స్ కరెక్షన్ చేయక పోవడం మీరు ఉద్యోగానికి అనర్హులని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఇంటర్మీడిట్ తరగతులను పరిశీలించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఎందుకు నేలపై కూర్చొన్నారని పిజిటిని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థులకు బెంచీలు రాలేదని సమాధానం చెప్పారు. మీరంతా బాగా చదువుకొని పాస్ అవుతేనే మీ టీచర్లు ఇక్కడ కొనసాగుతారని విద్యార్థులతో చెప్పారు. అలాగే వసతి గదుల్లోకి వెళ్ళి వాటి కొలతలను పరిశీలించారు. అలాగే మరుగుదొడ్లను కూడా పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారంగా అన్ని ఇస్తు న్నారా? అని విద్యార్థులను అడగగా ... అన్ని సక్రమంగా ఇస్తున్నారని సమాధానం ఇచ్చారు. ఆ తర్వాత అటెండెన్స్‌ను పరిశీలించగా....13 మంది టీచర్లలో నలుగురు మాత్రమే ఉన్నారని, మిగిలిన టీచర్లు వివిధ శిక్షణ కార్యక్రమం, మీటింగ్‌లకు వెళ్ళారని సిబ్బంది తెలియజేశారు. సోషియల్ టీచర్, హిందీ టీచర్ లకు నోటీసులు ఇస్తున్నామని, మీరు మీ వివరణను రాసివ్వాలని సెక్రెటరీ తెలిపారు. ఆ తర్వాత గార్లదిన్నె కేజీబీవీని తనిఖీ చేశారు. వసతి గదులను పరిశీలించి వాటి కొలతల గురించి ఎస్‌వోను అడిగి తెలుసు కున్నారు. కేజీబీవీలకు డిసెంబర్ ఆఖర్‌లోపు బంకర్ బెడ్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామని సెక్రెటరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్టోరియల్స్ చంద్రమోహన్‌రెడ్డి, గోపాల్, గోవిందురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హిందీ టీచర్‌తో నోట్ బుక్ చదివిస్తున్న సెక్రెటరీ మధుసూధన్‌రావు



భోజన నాణ్యతను అడిగి తెలుసుకుంటున్న సెక్రెటరీ



గార్లదిన్నె కేజీబీవీలో వసతి గదులను పరిశీలిస్తున్న సెక్రెటరీ

# మార్కెట్‌యార్డుచైర్‌పర్సన్‌గా ఫిర్దోస్‌భాను

హిందూపురం, నవంబర్ 21 ప్రభాతవార్త

హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన పాలక మండలిని నియమిస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో పేరొందిన హిందూపురం మార్కెట్‌యార్డ్ చైర్‌పర్స న్ పదవిని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వైసిపి నేత ఆర్‌కె ఖలీల్ సతీమణి ఫిర్దోస్‌భాను నియమితులయ్యారు. అదేవిధంగా మండలంలోని రాచపల్లికి చెందిన వైసిపి నాయకులు మహేందర్‌నాథ్‌రెడ్డిని వైస్‌చైర్మన్ పదవికి ఎంపిక చేశారు. వీరితో పాటు 13 మంది కమిటీ సభ్యులను నియమించింది. వీరితో పాటు కమిటీ గౌరవ చైర్మన్‌గా ఎమ్మెల్యే బాలకృష్ణ, సభ్యులుగా మున్సిపల్‌చైర్‌పర్స న్, సంబంధిత ప్రభుత్వ విభాగా లకు చెందిన ముగ్గురు అధికా రులు కూడా వున్నారు.



ఫిర్దోస్‌భాను



మహేంద్రనాథ్‌రెడ్డి

# జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, నవంబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తవళం గ్రామ సచివాలయం పరిధినందు నిర్వహిం చిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల్లో ఎన్నో విప్లమాత్మకమైన మార్పులు తీసుకొచ్చా రన్నారు. సంక్షేమ కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేసి ఆ కుటుం బానికి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంత లబ్ది చేకూరాలని వివరించాలన్నారు. ఇదే సంక్షేమ కార్యక్రమాలు మునుపుకు కొనసాగాలని అంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ అధికారంలోకి రావాలని వారికి మీ అందరి సహకారం కావాలని వివరించారు. ఈ కార్యక్రమం విజ యవంతం కావడానికి ప్రతి ఒక్క వైకాపా పార్టీ కార్యకర్త కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



డిస్‌ప్లే బోర్డ్‌ను ఆవిష్కరిస్తునన ఎమ్మెల్యే సిద్దారెడ్డి